## క్లుప్తంగా

### మహానందీశ్వరుడికి పల్లకీసేవ



పల్లకీ సేవ నిర్వహిస్తున్న దృశ్యం

మహానంది: శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు సోమవారం పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. హారతుల అనంతరం ఆలయ ప్రాకారాల్లో ఉత్సవం కనుల పండువగా జరిగింది. పూజా కార్యక్రమాల్లో ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్‌రెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పొన్నాపురంలో అగ్నిప్రమాదం



కంపోస్ట్‌యార్డులో చెలరేగుతున్న మంటలు

బొమ్మలసత్రం: నంద్యాల పట్టణంలోని మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన కంపోస్ట్ యార్డులో సోమవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. జిల్లా అగ్నిమాపక సహాయక ఫైర్ ఆఫీసర్ యోగేశ్వరరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. పొన్నాపురం శివారులో చెత్తను డంప్ చేసి వేరు చేసే కంపోస్ట్ యార్డులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో ప్లాస్టిక్ వస్తువులు పూర్తిగా కాలిపోయాయన్నారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి అక్కడికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.

### ప్రశాంతంగా ముగిసిన హోం ఓటింగ్



క్రిష్టిపాడులో హోం ఓటింగ్‌లో పాల్గొన్న అధికారులు

ఉయ్యాలవాడ : హోం ఓటింగ్ ప్రక్రియ మండలంలో రెండవ రోజు సోమవారం ప్రశాంతంగా జరిగింది. మండలంలో 36 మంది ఓటర్లు ఉన్నారని అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటరమణ తెలిపారు. వీరిలో హరివరం, రూపనగుడి గ్రామాల్లో ఒకరు చొప్పున మృతి చెందారు. మొదటి రోజు 21 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా.. రెండవ రోజు మాయలూరు, రూపనగుడి, కొండుపల్లె, పుచ్చకాయలపల్లె, కాకరవాడ, బోడెమ్మనూరు గ్రామాలోని 13 మంది తమ గృహాల వద్ద ఓటు వేశారని చెప్పారు.

దొర్నిపాడు: మండలంలో హోం ఓటింగ్ ముగిసిందని సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాసులు సోమవారం తెలిపారు. గుండుపాపలలో 3, డబ్ల్యూ గోవిందిన్నెలో 2, చాకరాజు వేముల 1, బుర్రారెడ్డిపల్లెలో 1, క్రిష్టిపాడులో 5 మంది హోం ఓటింగ్ హక్కును వినియోగించుకున్నట్లు చెప్పారు. మండలంలో 31 మంది దరఖాస్తు చేసుకోగా మొదటి రోజు 14 మంది, రెండో రోజు 15 మంది ఓటు వేశారు. మైక్రో అబ్జర్వర్ నరేంద్ర, వీఆర్ఓ ప్రవీణ్, బీఎల్ఓలు శ్రీనివాసులు, ఉశేనమ్మ పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధిని కొనసాగించుకుందాం





మర్రిపల్లెలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి. శిరివెళ్లలో గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

ఆళ్లగడ్డ: ప్రజా సమస్యలు తెలిసిన వాడిని.. నిత్యం మీ మధ్య ఉండి మీ అభివృద్ధికి కృషి చేస్తున్నా.. మరోసారి ఎన్నికల్లో ఓటుతో ఆదరించి గెలిపిస్తే సంక్షేమాభివృద్ధిని కొనసాగించుకుందామని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కోరారు. సోమవారం మండలంలోని అహోబిలం, దొరకొట్కాల, బాచేపల్లి తండా, బాచేపల్లి, కృష్ణాపురం, మర్రిపల్లె, యాదవాడ గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోకు అనూహ్య స్పందన లభించింది. ఆయా గ్రామాలకు చేరుకునే సమయంలో గ్రామ పొలిమేరకు భారీ సంఖ్యలో కార్యకర్తలు ఎదురేగి మేళతాళాలతో స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొట్టి నాగేశ్వర్‌రావు, నాసారి వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, తులసి, నరసింహారెడ్డి ఉన్నారు.

శిరివెళ్ల: ఐదేళ్లుగా మండల కేంద్రం శిరివెళ్లలో రూ.వంద కోట్లు సంక్షేమ పథకాలకు ప్రభుత్వం ఖర్చు చేసిందని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించగా జనం బ్రహ్మరథం పట్టారు. వారు మాట్లాడుతూ శిరివెళ్ల అభివృద్ధికి ఐదేళ్లుగా తాము చిత్తశుద్ధితో పనిచేశామన్నారు. రూ.8 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్వహించామని, 756 మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయించామన్నారు. సొంతంగా, జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు రూ.4.67 కోట్ల బిల్లులు మంజూరయ్యాయని చెప్పారు. 2,345 మంది పొదుపు మహిళలకు రూ.3 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.అబ్దుల్ సలాం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు నజీర్, పార్టీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, ఎంపీపీ నాయక్ వసీం, సర్పంచు సాలమ్మ, ఉప సర్పంచు ఇంతియాజ్, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ హఫీజ్, దాడిరెడ్డి తిమ్మరాయుడు, నాయకులు దొర్నిపాటి రఫీ, సర్దార్, గౌండా ఇబ్రహీం, సయ్యద్ ఉశేని, పసుల ప్రతాప్, రిటైర్డ్ ఎంఈఓ మహమ్మద్ బాషా, ముడిమేల నాగరాజు, ఉల్లి సుబ్బరాయుడు, పెద్దన్న, గండికోట పార్థుడు, సముద్రాల సత్యనారాయణశ్రేష్ఠి, చంద్ర, బుగ్గాని అహమ్మద్ బాషా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి



శిరివెళ్లలో నిర్వహించిన రోడ్‌షోకు తరలివచ్చిన గ్రామస్తులు

# బాబు మేనిఫెస్టోతో ఉద్యోగులకు జీతాలు కష్టమే



ఓల్డ్‌టౌన్‌లో శిల్పా రవి నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న స్థానికులు

బొమ్మలసత్రం: ఎన్నికల్లో అధికారం చేజిక్కించుకునేందుకు చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అమలు చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా ఉండదని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 3, 4వ వార్డుల్లో కౌన్సిలర్లు సమ్మద్, తబ్రేజ్ ఆధ్వర్యంలో ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, రాష్ట్రమైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, ఏపీ స్టేట్ మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్ డాక్టర్ నౌమన్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసాతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో స్థానికుల నుంచి ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లుగా అందజేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్సార్‌సీపీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నాయన్నారు. టీడీపీ విధానాలు నచ్చక ఆ పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ పరిణామాలు తమకు నూతన ఉత్సాహాన్ని నింపుతుంటే టీడీపీ నాయకుల వెన్నులో వణుకు, ఆందోళన మొదలైందన్నారు. ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి తమను గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ కౌన్సిలర్ చాంద్‌బై, గన్నీ కరీమ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పడకండ్ల సుబ్రహ్మణ్యం, సలాముల్లా, సోహెల్‌రాణా, సాహెబ్, ఎంఎం గౌస్, ఫిరోజ్, ఇసాక్‌బాషా, అన్వర్, జాకీర్, ఖాజాబాబా, సుబాన్, జైలాన్, వేణుగోపాల్, హుయుమూన్, సలాం, అక్బర్, రసూల్, మాలిక్, వలి, హుసేన్‌రెడ్డి, రామయ్య, సిద్దం మహేష్, సుహేల్, సుమశ్రీ రవి, కుమార్, దిరివీధి సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి





కానాల గ్రామంలో శిల్పా రవిని గజమాలతో సత్కరిస్తున్న స్థానికులు, హారతినిస్తున్న మహిళ

## మోసం.. బాబు నైజం

నంద్యాల(అర్బన్): చంద్రబాబు పాలన అంతా అవినీతి, అక్రమాలేనని, అధికారం కోసం మోసపూరిత హామీలు గుప్పించడం, అధికారంలోకి రాగానే వాటిని విస్మరించి ప్రజలను మోసం చేయడం ఆయన నైజమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం మండలంలోని కానాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విజయశేఖర్ రెడ్డి, జగదీశ్వరరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు కానాల మజరా గ్రామం కంపెనీ కొట్టాలలో గ్రామస్తులు గజమాలతో సత్కరించి పూల వర్షం కురిపించారు. బైక్ ర్యాలీతో కానాలకు బయల్దేరిన ఎమ్మెల్యేకు అడుగడుగునా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాని కోరారు. పోచా జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ బావమ్మ, ఎంపీటీసీ రంగారావు, నాయకులు ఫారూక్, దూదేకుల కాశీం, అక్రం, సింగరయ్య, మోహిద్దీన్, నాగన్న, మరియదాసు, సుబ్బనర్సయ్య, మధుబాబుగౌడ్, ధనుంజయరెడ్డి, హుసేన్‌వలి, ప్రసాద్, నాగేంద్ర, ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రచారం..



చిలుకలూరులో ప్రచారం చేస్తున్న మనోహర్‌రెడ్డి



టి.లింగందిన్నెలో ప్రచారం చేస్తున్న సిద్ధార్థరెడ్డి

రుద్రవరం: ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, గంగుల సారికారెడ్డి చిలుకలూరు,పేరూరులో ప్రచారం చేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకుడు సిద్ధార్థ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవ రెడ్డి టీ.లింగందిన్నెలో ఇంటింటికీ తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం వారు వేర్వేరుగా ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. సర్పంచులు ప్రసాదరెడ్డి, కోనేటి దేవదానం, నాయకులు కుళాయి, రెడ్డి, చిన్నకుళాయిరెడ్డి, హుసేన్‌సా, పార్థుడు, ఎర్రన్న, మోహన్‌రెడ్డి, హరినారాయణ, గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి,శీలయ్య,తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.



మందలూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న గంగుల అవంతిక

రుద్రవరం: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను ముఖ్యమంత్రిగా మళ్లీ గెలిపించుకోవాలని అందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని గంగుల అవంతికా రెడ్డి, గంగుల శిరీష ఓటర్లను కోరారు. మండలంలోని మందలూరులో సోమవారం వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచు నిర్మలమ్మ,మండల ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి,శ్రీనివాస రెడ్డి,రవికుమార్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి,సుభాన్ ఉన్నారు.



ఎం.కృష్ణాపురంలో ప్రచారం చేస్తున్న శిల్పారెడ్డి

గోస్పాడు: ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న వారికి ఓటు వేయాలని శిల్పారెడ్డి అన్నారు. మండలంలోని ఎం.కృష్ణాపురం గ్రామంలో సర్పంచ్ కోటేశ్వరరెడ్డితో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.



16వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న శిల్పా రెడ్డి

నంద్యాల టౌన్: పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ వాసగిరి విజయభాస్కర్ ఆధ్వర్యంలో శిల్పారెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్ర ప్రగతిలో భాగం కావాలని కోరారు. మాజీ కౌన్సిలర్ చింతల శ్రీనివాసులు, ఏ చంద్రశేఖర్ రెడ్డి, వార్డు ఇన్‌చార్జి రమేష్, ప్రదీపు రాఘవ రామచంద్రారెడ్డి షరీఫ్, సుబ్బరాయుడు, అనిల్ కుమార్, సువర్ణ శ్రీదేవి, అడ్వకేట్ సుబ్బరాయుడు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.



గుంతనాలలో ప్రచారం చేస్తున్న కోటేష్ మాదిగ

నంద్యాల(అర్బన్): వైఎస్సార్‌సీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కోటేష్ మాదిగ కోరారు. అయ్యలూరు, పెద్దకొట్టాల, బిల్లలాపురం, కొత్తపల్లె, గుంతనాల గ్రామాల్లోని మాదిగ వాడల్లో ప్రచారం చేశారు.

## టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



నేలంపాడులో భూమా కిశోర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ శ్రేణులు

చాగలమర్రి: మండలంలోని నేలంపాడు గ్రామంలో టీడీపీకి చెందిన సుమారు 70 కుటుంబాలు.. శివశంకర్‌రెడ్డి, వేంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో భూమా కిశోర్ రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరా యి. దీంతో మండలంలో టీడీపీకి భారీ దెబ్బ తగిలినట్లయ్యింది. ఇప్పటి వరకు గ్రామంలో టీడీపీకి కంచుకోటగా ఉండేది. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు కాటసాని బాలిరెడ్డి, ఒంటెద్దు శివరామిరెడ్డి, బొల్లు రాముడు, సాంసన్, ప్రవీణ్, పుష్పరాజ్, యోహాన్, రాజా, ఇమ్మానియేల్, ఆదాం, అల్లూరు సాల్మన్, వినోద్‌లతో పాటు సుమారు 70 కుటుంబాలకు చెందిన 300 మంది తెలిపారు. మాజీ ఎంపీపీ రాంపల్లె రఘునాథ్‌రెడ్డి, గౌస్, మధుసూదన్‌రెడ్డి, పులి చంద్రశేఖర్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

## ఫ్యాన్‌కు ఓటేద్దాం.. వైఎస్సార్‌సీపీని గెలిపిద్దాం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాగిని రవిసింగారెడ్డి



పాండురంగాపురం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న రమాదేవి

బొమ్మలసత్రం: సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ సీఎంగా గెలిపించాలని నాగిని రవిసింగారెడ్డి అన్నారు. పట్టణంలోని 38వ వార్డు వైఎస్సార్ నగర్‌లో కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇన్‌చార్జ్ పీవీ రమణతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కాలనీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి శిల్పా రవిని గెలిపించాలని కోరారు. సోమశేఖర్, శివకృష్ణా, సాయి, నరసింహారావు, అంకాలయ్య, తిరుపతి, జాకీర్, సుబ్బయ్య, నరేష్, కుమ్మరి శివ, అన్వర్‌బాషా, నరేష్‌కుమార్, అలీమాషా, విజయ్‌కుమార్, దర్గయ్య, గీతా, మదార్‌బీ, నాగలక్ష్మి, మాధవిలత పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సతీమణి రమాదేవి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పాండురంగాపురం గ్రామంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి శిల్పారవి, పోచాను గెలిపించాలని కోరారు. మధుసూదన్‌రెడ్డి, అప్పిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పున్నారెడ్డి, సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, శేషిరెడ్డి పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రగతి పరుగులు

- బిల్లలాపురం, రాయమాల్పురంలో రూ.70 లక్షలతో అభివృద్ధి పనులు
- సీసీ రోడ్లు, డ్రైన్లు, ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు
- రూ.96 లక్షలతో పాఠశాలల్లో వసతుల కల్పన
- రూ. 80 లక్షలతో సచివాలయాల నిర్మాణం
- రూ. 40 లక్షలతో ఆర్బీకేలు
- సంక్షేమ పథకాలతో స్థానికులకు రూ.26 కోట్ల లబ్ధి




బిల్లలాపురం గ్రామ సచివాలయం



రాయమాల్పురంలో ఏర్పాటైన సీసీరోడ్డు

నంద్యాల(అర్బన్): వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పల్లెలు ప్రగతి బాటలో పరుగులు తీస్తున్నాయి. మౌలిక వసతుల కల్పన ఒక వైపు, అభివృద్ధి పనులు చేపడుతుండటంతో పల్లె ముఖచిత్రం మారిపోయింది. పట్టణాలకే పరిమితమైన ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగులు, సేవలు గ్రామంలో అందుబాటులోకి రావడంతో పట్టణ వాతావరణం నెలకొంది. మండలంలోని బిల్లలాపురం, రాయమాల్పురం సచివాలయాల పరిధి అభివృద్ధి పరుగులు పెడుతోంది. వివిధ రకాల నిధులతో ఆయా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించారు. సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో పాటు ఇంటింటికీ మంచినీటి కుళాయి ఏర్పాటు చేశారు. ప్రజలు మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లకుండా స్థానికంగానే వారికి అవసరమైన ప్రభుత్వ సేవలందించేందుకు సచివాలయ వ్యవస్థ, రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు అందించేందుకు ఆర్బీకేలు, పాడి రైతులు లాభాలు గడించేందుకు అవసరమైన బల్క్ మిల్క్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. విద్యాభివృద్ధిలో భాగంగా పాఠశాలల ఆధునీకరించింది. ఇక డీబీటీ విధానంలో సంక్షేమ పథకాల ద్వారా ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకు కోట్లాది రూపాయలను వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో జమచేసింది. సమస్యలు తీరడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారు.

**బిల్లలాపురంలో అభివృద్ధి ఇలా..**

➡ రూ.40 లక్షలతో సచివాలయం, రూ. 20 లక్షలతో ఆర్బీకే కేంద్రం నిర్మించారు.

➡ రూ.10 లక్షలు ఎంపీ ల్యాండ్స్, రూ. 16 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్‌లు ఏర్పాటు చేశారు.

➡ రూ. 3 లక్షల ఉపాధి నిధులతో సీసీ రోడ్లు, రూ.2 లక్షల పంచాయతీ నిధులతో డ్రైనేజీల నిర్మాణం

➡ రూ.4 లక్షలతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాల ఏర్పాటు

➡ రూ. 3లక్షలతో బోర్లు, పైపులైన్లు వేశారు.

➡ రూ. 56 లక్షలతో నాడు నేడు క్రింద గ్రామంలోని పాఠశాలలను రూపుదిద్దారు

➡ సంక్షేమ పథకాల ద్వారా గ్రామస్తులకు రూ.14 కోట్లు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది.

**రాయమాల్పురంలో ...**

➡ రాయమాల్పుపురం సచివాలయ పరిధిలో రూ.40 లక్షలతో సచివాలయం, రూ. 20 లక్షలతో ఆర్బీకే కేంద్రం ఏర్పాటయ్యాయి.

➡ రూ.12 లక్షల గడప గడపకు మన ప్రభుత్వం నిధులు, రూ. 8లక్షల ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్‌లు ఏర్పాటయ్యాయి.



బిల్లలాపురంలో నిర్మించిన ఆర్బీకే

➡ మరో రూ.1.50 లక్షలతో బోరు, మోటర్లు ఏర్పాటు చేశారు.

➡ రూ. 40 లక్షలతో నాడు నేడు కింద గ్రామంలోని పాఠశాలలను అధునికీకరించారు.

➡ సంక్షేమ పథకాల ద్వారా గ్రామ ప్రజలకు రూ.12 కోట్లు లబ్ధి చేకూరింది.

**ఒకటో తేదీ ఉదయాన్నే పింఛన్ అందింది**



వలంటీర్లు ప్రతీ నెల ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటికి వచ్చి పింఛన్ అందజేసేవారు. ఈ ఏడాది జనవరి నుంచి రూ.3 వేలు ఇస్తున్నారు. దళారుల ప్రమేయం లేకుండానే పింఛన్లు ఇవ్వడం సంతోషకరం. గతంలో పింఛన్, ఇతర పథకాలు పొందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. పింఛన్ కోసం పడిగాపులు కాసేవాళ్లం. జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులేవీ లేవు.

– చిన్నరామకృష్ణారెడ్డి, బిల్లలాపురం

**గ్రామాల రూపురేఖలు మారాయి**



మా గ్రామం ఒకప్పుడు అభివృద్ధికి దూరంగా ఉండేది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామం రూపురేఖలు మారాయి. సచివాలయం, రైతు భరోసా కేంద్రాల భవనాల నిర్మించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామంలోనే అందుతున్నాయి. సీసీ రోడ్లు, డ్రైన్‌లు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ప్రజలు సంతోషంగా ఉన్నారు.

– పూలశీను, రాయమాల్పురం

**ఆకతాయికి జైలు శిక్ష**

నంద్యాల(వ్యవసాయం): మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఆకతాయికి సోమవారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామిరెడ్డిగారి రాంభూపాల్‌రెడ్డి జైలు శిక్షను ఖరారు చేసినట్లు పోలీసులు తెలిపారు. బైటిపేటకు చెందిన మనోహర్ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేధించాడు. వన్‌టౌన్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా జడ్జి నాలుగు రోజుల పాటు జైలు శిక్ష విధించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నంద్యాల, ఆళ్ళగడ్డ
99122 20581 (నంద్యాల)
70750 09103 (ఆళ్ళగడ్డ)
Office mail : sakshiknladvt@gmail.com